క్లుప్తంగా

టేకు గద బహూకరణ



గద అందజేస్తున్న శ్రీహరి- వాసవి దంపతులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామికి హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన శ్రీహరి, వాసవి దంపతులు టేకు గదను బహూకరించారు. గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఆలయ ఈఓ లక్ష్మణరావుకు గదను అందజేశారు. ఈ సందర్భంగా దాతలను సన్మానించారు. కార్యక్రమంలో అర్చకుడు హరీష్‌కుమార్‌చార్యులు, కిరణ్‌కుమార్‌గౌడ్, రమేష్, సిబ్బంది ఉన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు అండగా ఉంటాం



వంట సామగ్రి అందజేస్తున్న నూర్‌భాషా సంఘం నాయకులు

కోదాడరూరల్ : నూర్‌భాషా కులస్తుల పేదింటి ఆడబిడ్డలకు అండగా ఉంటామని నూర్‌భాషా రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్.మీరా అన్నారు. గురువారం మండల పరిధిలోని కాపుగల్లులో ఆ కులానికి చెందిన షేక్.నసీమా వివాహం సందర్భంగా రూ.10వేల విలువైన సామగ్రిని అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో పీర్‌సాహెబ్, దాదావలి, సైదా, అబ్దుల్‌రహీం, అలీ, జానీ తదితరులు ఉన్నారు.

మన ఊరు -మన బడి పనుల పరిశీలన

నడిగూడెం : మండల పరిధిలోని సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు–మన బడిలో భాగంగా జరుగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులతో పాటు ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పనులను గురువారం మండల విద్యాధికారి ఎండీ.సలీం షరీఫ్ పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి, ఉపాధ్యాయులు ఉన్నారు.

పోరాట యోధుడు 'అరిబండి'



అరిబండి జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

పాలకవీడు : పోరాట యోధుడు, నిరాడంబరుడు, నిస్వార్థ ప్రజాసేవకుడు సీపీఎం పార్టీ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ అరిబండి లక్ష్మీనారాయణ అని ఆ పార్టీ మండల కార్యదర్శి అనంతప్రకాష్ అన్నారు. అరిబండి జీవిత చరిత్ర, రాజకీయ ప్రయాణం, ఉద్యమ ప్రస్థానం తెలుపుతూ రాసిన 'అరుణతార అరిబండి' పుస్తకాన్ని గురువారం ఆయన పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పగడాల మట్టేష్, సుంకరి క్రాంతికుమార్, గుర్రం ధనమూర్తి, రాజు, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

నేరేడుచర్ల : మైనారిటీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరేడుచర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం ఎస్‌బీఐ, ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు 41 మంది లబ్ధిదారులు హాజరైనట్లు కమిషనర్ ఎస్.వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, బ్యాంకు సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు పకడ్బందీగా నిర్వహించాలి

మఠంపల్లి : మండలంలోని గ్రామాలలో ఉపాధి హామీ పనులు పకడ్బందీగా నిర్వహించాలని ఈజీఎస్ ఏపీఓ ఉమ కోరారు. గురువారం ఆమె మండలంలోని అల్లీపురంలో ఉపాధి పనుల పరిశీలనలో భాగంగా సెగ్రిగేషన్ షెడ్లు, పల్లె ప్రకృతివనం, పాఠశాలను పరిశీలించి మాట్లాడారు. ఆమెవెంట సర్పంచ్ కోళ్లపూడి జోజి, పంచాయతీ కార్యదర్శి నరేందర్‌రెడ్డి, టీఏ ఖంగయ్య, ఎఫ్ఏ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

కారల్ మార్క్స్ వర్ధంతి సభ

హుజూర్‌నగర్ : కాయకష్టం చేసే కార్మికులే పాలకులు కావాలని సీపీఐ ఎంఎల్ నాయకుడు కాకి అజయ్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని శ్రామిక భవన్‌లో నిర్వహించిన కారల్ మార్క్స్ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు మేకల నాగేశ్వరరావు, చందర్‌రావు, గురవయ్య, పెద్దనాగేశ్వరరావు, వీరయ్య, చిన్న నాగేశ్వరరావు, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

నిందితులను అరెస్ట్ చేయాలి

మునగాల : రాష్ట్రంలో టీఎస్ పీఎస్సీ పరీక్ష పేపర్ లీకైన ఘటనలో నిందితులను అరెస్ట్ చేయాలని సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి కాసర్ల రాజేష్ గురువారం కోరారు. ఏఈ, లైన్‌మెన్ పరీక్షలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఏఈ పరీక్షలు తిరిగి జరపాలని కోరారు.

నిర్వహణ భారం.. అభివృద్ధి శూన్యం

- మాధవగూడెం నూతన గ్రామ పంచాయతీపై ప్రభుత్వం చిన్నచూపు
- నిధులు సరిపోక ఇబ్బందులు
- అభివృద్ధికి నోచుకోని గ్రామం
- ప్రత్యేక ఫండ్ కేటాయించాలని వేడుకోలు

చిలుకూరు : ప్రత్యేక రాష్ట్రం వచ్చాక నూతనంగా ఏర్పడిన మండలంలోని మాధవగూడెం మైనర్ గ్రామ పంచాయతీ నిర్వహణ భారంగా మారింది. కొండాపురం గ్రామ పరిధిలో ఉన్న ఈ గ్రామాన్ని 2019లో నూతన గ్రామ పంచాయతీగా చేశారు. ఆ తరువాత మొదటిసారి జరిగిన ఎన్నికల్లో సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే ఏకగ్రీవం అయిన గ్రామపంచాయతీకి ప్రత్యేక నిధులు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ చిల్లీగవ్వ కూడా ఇవ్వలేదు. కొత్త గ్రామ పంచాయతీ అయినా ఒక్క రూపాయి అదనంగా రాలేదు.



మాధవగూడెం గ్రామ పంచాయతీ భవనం

పాఠశాలలో పంచాయతీ కార్యాలయం..

కాగా, గ్రామ పంచాయతీకి సొంత భవనం లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలోని ఒక గదిలో నిర్వహిస్తున్నారు. ఈ గ్రామానికి ప్రతి ఏడాది జనరల్, కేంద్ర, రాష్ట్ర ఫైనాన్స్ నిధులు మొత్తం రూ. 8 లక్షలు వస్తున్నాయి. ఈ నిధులలో గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న ఇద్దరు సిబ్బందికి ఏడాదికి రూ. 2 లక్షలు, కరెంట్ బిల్లు నెలకు రూ.15 వేలు నుంచి రూ. 18 వేలు చొప్పున సుమారుగా రూ.2 లక్షలు, ట్రాక్టర్ ఈఎంఐ (మూడు నెలలకొకసారి) రూ. 33 వేలు చొప్పున రూ. 1.32 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన సుమారు రూ. 2.50 లక్షలతో గ్రామ పంచాయతీ నిర్వహణ, వీధి లైట్లు, పారిశుద్ధ్యం పనులకు ఉపయోగిస్తున్నారు. ఇక వచ్చిన నిధులన్నీ నిర్వహణకే సరిపోతుండడంతో గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదు. దీంతో గ్రామంలో ఒక డ్రెయినేజీ గాని, సీసీ రోడ్డు గాని ఏర్పాటు చేయలేదు. పల్లెప్రకృతి వనానికి మొక్కలు కూడా కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొంది. ఒకవేళ అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తే సిబ్బందికి జీతాలు ఇవ్వలేరు. దీనికి తోడు ట్రాక్టర్‌కు డీజిల్, ఇతర ఖర్చులకు రూపాయి కూడా లేక గ్రామ పంచాయతీ నిర్వహణ ఇబ్బందికరంగా ఉంది. మరోపక్క ఈ గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇళ్లు శిథిలావస్థకు చేరుకున్నా, నేటికీ ఒక్క డబుల్ బెడ్ ఇళ్లు మంజూరు కాలేదు.

నేటికీ ప్రత్యేక నిధులు రాలేదు



నూతనంగా గ్రామ పంచాయతీ ఏర్పాటయిన తరువాత నేటికీ ఒక రూపాయి కూడా అదనంగా నిధులు మంజురు కాలేదు. సర్పంచ్ ఏకగ్రీవం అయితే నిధులు ఇస్తామని చెప్పినారు కానీ ఆ నిధుల కూడ రాలేదు. వచ్చే నిధులతో గ్రామ పంచాయతీ నిర్వహణ సరిపోతోంది. అభివృద్ధి పనులు చేయలేకపోతున్నాం. ఇప్పటికైనా ప్రత్యేక నిధులు మంజురు చేయాలి.

– మాదాను లింగయ్య, సర్పంచ్, మాధవగూడెం

సరిపడా సిబ్బంది లేరు



మాదవగూడెం గ్రామ పంచాయతీలో సరిపడా సిబ్బంది లేరు. కేవలం ఇద్దరే ఉన్నారు. వీధి లైట్లు, పారిశుద్ధ్యం నిర్వహణకు సరిపడా సిబ్బంది లేరు. అదనంగా పెట్టుకుని జీతాలు ఇవ్వలేం. గ్రామ పంచాయతీకి భవనం కూడా లేదు. పాఠశాలలో ఒక గదిలో జీపీ ఏర్పాటు చేశాం. వచ్చే నిధులతో జీతాలు, కరెంట్ బిల్లులు, ట్రాక్టర్ ఈఎమ్ఐకే సరిపోతున్నాయి. గ్రామ పంచాయితీ నిర్వాహణ ఇబ్బంది ఉంది.

– కల్లు కవిత, పంచాయతీ కార్యదర్శి, మాధవగూడెం

బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

చిలుకూరు : గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని బేతవోలు గ్రామంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ మండల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు. కోదాడ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కాగా గ్రామానికి చెందిన పలువురు వివిధ పార్టీల నుంచి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

చిలుకూరులో బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని గురువారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చి కార్యాలయానికి వచ్చిన తక్షణమే పరిష్కారం చేయాలన్నారు. ఈ సందర్భంగా చిలుకూరు అభయాంజనేయస్వామి ఆలయం నుంచి పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా అభయాంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కొండా సైదయ్య, నలబోలు శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ భట్టు శివాజీనాయక్, సొసైటీ చైర్మన్లు అలసకాని జనార్దన్, బాషం సైదులు, వైస్ చైర్మన్ జానకీరామాచారి, శ్రీను, డీఎల్‌డీఏ డైరెక్టర్ నర్సయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



చిలుకూరులో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

జిల్లా అధ్యక్షుడిగా శివ

గరిడేపల్లి : తెలంగాణ ప్రగతి శీల శ్రామిక హ్యాండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని గడ్డిపల్లి గ్రామానికి చెందిన వీరండ్ శివ ఎన్నికయ్యారు. గురువారం స్థానికంగా జరిగిన ఆ సంఘం సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల శ్రీనివాస్, రేగట్టె అరవింద్, ఎస్‌కే మీరా, బత్తిని సైదులు, డివిజన్ ప్రధాన కార్యదర్శి కామల్ల సుందరయ్య, బత్తిని సైదులు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు కామళ్ల శ్రీను శివను అభినందించారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి

కోదాడరూరల్ : విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని, వాటి సాధన దిశగా చదువును కొనసాగించాలని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని భీక్యాతండా ప్రాథమికోన్నత పాఠశాల 50వ వార్షికోత్సం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు ఉపాధ్యాయులు బీజం వేయాలన్నారు. పాఠశాల 50 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో స్థానిక నాయకుల కృషితో పీఎం శ్రీపథకం కింద రూ.కోటి రూపాయల నిధుల మంజూరుకు ఎంపిక కావడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాణోతు అంబేద్కర్, పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, ఎంఈఓ సలీంషరీఫ్, హెచ్ఎం భాస్కర్‌రావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఉన్నారు.



పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావును సన్మానిస్తున్న ఎంపీపీ కవిత, తదితరులు

పూజా సామగ్రి విక్రయానికి వేలం

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురంలో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో టెంకాయలు, పూజా సామగ్రి విక్రయానికి గురువారం వేలం పాట నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ సాతులూరి వెంకటేశ్వరరావు, ఈఓ తుమ్మల వెంకటచలపతిరావు తెలిపారు. రానున్న రెండు సంవత్సరాల కాలపరిమితికి ఆలయ ప్రాంగణంలోని దుకాణంలో టెంకాయలు, పూలు, పూజా సామగ్రి విక్రయించడం కోసం బూరుగడ్డ ఆలయ ఈఓ లక్ష్మణరావు పర్యవేక్షణలో వేలం పాట నిర్వహించినట్లు పేర్కొన్నారు. రెండు సంవత్సరాలకు గాను రూ.2.60 లక్షలకు గరిడేపల్లి మండలం కాచవారిగూడెంకు చెందిన అనంతు భవాని టెంకాయల దుకాణాన్ని దక్కించుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చీకూరి రాజారావు, ఆలయ మాజీ చైర్మన్ చీకూరి సోమయ్య, ధర్మకర్తలు వెంకటేశ్వర్లు, రాఘవయ్య, సైదులు, హుస్సేన్, సుందరయ్య, పుల్లయ్య, రాంబాబు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలి



మునగాలలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు



మఠంపల్లి : పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మునగాల : ఈనెల 17 నుంచి 29 వరకు జరిగే జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బుర్రి శ్రీరాములు కోరారు. గురువారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జనచైతన్య యాత్ర పోస్టర్ ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ మత విద్వేషాలను రెచ్చగొట్టి తెలంగాణలో అధికారంలోకి రావాలనే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు డి.స్టాలిన్‌రెడ్డి, మండవ వెంకటాద్రి, వెంకన్న, నాగయ్య, గోపయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై జనచైతన్యయాత్ర..

మఠంపల్లి : ప్రజాసమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటంలో భాగంగా ఈనెల 17 నుంచి 29 వరకు సీపీఎం ఆధ్వర్యంలో జిల్లాలో జనచైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్, జిల్లా కమిటీ సభ్యుడు భూక్యాపాండునాయక్ అన్నారు. గురువారం మఠంపల్లిలోని సీపీఎం కార్యాలయంలో జనచైతన్య యాత్ర పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు శాగంరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, సయ్యద్ రన్ మియా, రాము, ప్రభుదాసు, సైదమ్మ, నాగమణి, కోటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జనచైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నడిగూడెం : ఈ నెల 17 నుంచి 29 వరకు నిర్వహించనున్న జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. గురువారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయం ఎదుట వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈ చైతన్య యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, రైతు సంఘం మండల కార్యదర్శి బీరవల్లి సుధాకర్‌రెడ్డి, సీఐటీయు మండల అధ్యక్షుడు మల్లెల వెంకన్న, అనంతుల కృష్ణయ్య, ఎస్‌కే.లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : ఈనెల 17వ తేదీ నుంచి 29వ తేదీ వరకు జరగనున్న జన చైతన్య యాత్ర వాల్ పోస్టర్ గురువారం సీపీఎం పట్టణ కార్యదర్శి కోదమగుండ్ల నగేష్ ఆవిష్కరించి మాట్లాడారు.కార్యక్రమంలో సీపీఎం నాయకులు తిరుపతయ్య, మీనయ్య, రామ్మూర్తి, శ్రీను, ఆఫీజ్, ఏసు, సైదులు, లింగయ్య తదితరులున్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : ఈ నెల 17 నుంచి 29 వరకు జరిగే జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ కోరారు. గురువారం మండలంలోని అమరవరంలో రైతులు, కార్మికలతో కలిసి జనచైతన్య యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి షేక్ ఖాసీం, షేక్ సైదా, బాలసైదులు, వెంకన్న, ముత్తిలింగం, వెంకన్న, హుస్సేన్, పిచ్చయ్య, రైతులు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

విజయవంతానికి కార్యకర్తలు కృషిచేయాలి

గరిడేపల్లి : సీపీఎం ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ నుంచి 29 వరకు నిర్వహించే జన చైతన్య యాత్రను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నగర పాండు అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెస్ భవనంలో జరిగిన సీపీఎం మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తూ చేపట్టిన జన చైతన్య యాత్ర చేపట్టినట్లు తెలిపారు. ప్రతిపక్షాలను టార్గెట్ చేసి బీజేపీ పార్టీ అధికారాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వెంకట్‌రెడ్డి, మండల కార్యదర్శి యాకుబ్, నాయకులు దోసపాటి భిక్షం, సోమయ్య, అంబటి భిక్షం, నందిపాటి మట్టయ్య, వెంకటప్పయ్య, బొల్లెపల్లి శ్రీను, నాగయ్య, వెంకన్న, సైదిరెడ్డి తదితరులున్నారు.

జిల్లా సాధనకు అఖిలపక్ష సమావేశం

నేరేడుచర్ల : మిర్యాలగూడ జిల్లా సాధనకు సకలజనులు ఉద్యమించాలని నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి మండలాల అఖిలపక్ష నాయకులు కోరారు. గురువారం నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మిర్యాలగూడ, నాగార్జునసాగర్, హుజూర్‌నగర్ నియోజకవర్గాలను కలిపి మిర్యాలగూడ జిల్లాగా ఏర్పాటు చేస్తే ప్రజలకు పాలన సులభమవుతుందన్నారు. మిర్యాలగూడకు జిల్లా కావడానికి అన్ని అర్హతలు ఉన్నందున ఈ ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవించి సీఎం కేసీఆర్ జిల్లాగా ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు జ్వాలా వెంకటేశ్వర్లు, చేగొండి మురళి, కొణతం సత్యనారాయణరెడ్డి, ధనుంజయనాయుడు, రమేష్, నగేష్, వెంకటేశ్వర్లు, ప్రకాష్, నవీన్, నాగేశ్వరరావు, జంగారావు, సత్యం అనంతప్రకాష్, శ్రీనివాస్, అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

పొట్టి శ్రీరాములును ఆదర్శంగా తీసుకోవాలి

కోదాడఅర్బన్ : అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు అన్నారు. గురువారం స్థానిక పాత మండల పరిషత్ కార్యాలయంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి వాసవి యూత్ క్లబ్, ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాసవీ యూత్ క్లబ్, ఆర్యవైశ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

మునగాల : మండల కేంద్రంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 122వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు, రోగులకు, దివ్యాంగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ జిల్లా గవర్నర్ వంగవేటి వెంకటగురుమూర్తి, మండల అధ్యక్షుడు కాపర్తి మణికంఠకుమార్, ఆర్యవైశ్య పెద్దలు కందిబండ సత్యనారాయణ, అర్వపల్లి శంకర్, పీవీడీ.ప్రసాద్, వాసా శ్రీనివాస్, చిల్లంచర్ల శ్రీనివాస్, ప్రభాకర్, మంగేష్, నాగరాజు సర్పంచ్ ఉపేందర్ పాల్గొన్నారు.

పరీక్షా సామగ్రి అందజేత

గరిడేపల్లి : మండల కేంద్రంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని గురువారం వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గరిడేపల్లి, పొనుగోడు, కీతవారిగూడెం, కస్తూరిబా గాంధీ ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న 120 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, స్కేల్స్, పెన్సిల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాత, మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, హెచ్ఎం సత్యనారాయణరెడ్డి, వాసవీ క్లబ్ అధ్యక్షుడు ఓరుగంటి వీరస్వామి, కార్యదర్శి సురేష్, పొలిశెట్టి శ్రీనివాస్, ఈగ వెంకన్న, వనితా క్లబ్ అధ్యక్షురాలు శ్రీరంగం కవిత, కార్యదర్శి కందిబండ రమాదేవి, పొలిశెట్టి రాధిక, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు నివాళి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ నాయకులు వి.నర్సింహారావు, పి.లక్ష్మీనర్సింహారావు, టి.శేఖర్, వి.నాగేశ్వరరావు, బి.రామారావు, లోకేశ్వరరావు, రవి, రామకృష్ణ, చిరంజీవి, వి. వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని గురువారం నేరేడుచర్లలో ఆర్యవైశ్య సంఘం, వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు రాచకొండ రాంమోహన్‌రా వు, వాసవీ, వనతా క్లబ్‌ల అధ్యక్ష, కార్యదర్శులు, కో శాధికారిలు లక్ష్మణ్, శ్రీలత, కోటేశ్వర్‌రావు, సంధ్య, అశోక్, భాగ్యలక్ష్మి, సభ్యులు విజయలక్ష్మి, అరుణ, వాసంతి, శ్రీనివాస్‌రావు, నటరాజ్, లక్ష్మయ్య, ప్రసాద్, అశోక్, అంజయ్య, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.



హుజూర్‌నగర్ : పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు



మునగాలలో నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవీక్లబ్ సభ్యులు



గరిడేపల్లి : ప్రభుత్వ పాఠశాలలో పరీక్షా ప్యాడ్లు అందజేస్తున్న సంఘం సభ్యులు



నేరేడుచర్లలో నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు



కోదాడఅర్బన్ : పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న వాసవీ క్లబ్ యూత్ సభ్యులు

ఆల్ ది బెస్ట్.. పరీక్ష బాగా రాయండి



కోదాడఅర్బన్ : పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్తున్న ఎంపీపీ కవితారెడ్డి

కోదాడఅర్బన్ : కోదాడలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు గురువారం పరీక్షా కేంద్రం వద్ద ఎంపీపీ చింత కవితారాధారెడ్డి ఆల్ ది బెస్ట్ చెప్పి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షలు అంటే భయాన్ని, ఒత్తిడిని వీడి ప్రశాంతంగా రాయాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సలీం షరీఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు


హుజూర్‌నగర్ : పట్టణంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలుగు, సంస్కృతం, హిందీ పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 285 మంది విద్యార్థులకు 273 మంది, ప్రియదర్శిని కాలేజీలో 185 మంది విద్యార్థులకు 182 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాల తనిఖీ

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలను జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ రాజయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షలు నిర్వహిస్తున్న గదులను తనిఖీ చేసి, విద్యార్థులకు ఏర్పాటు చేసిన మౌళిక వసతులను పరిశీలించారు. అదేవిధంగా ఎంపీడీఓ యం.యర్రయ్య పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

అక్రమ వెంచర్లపై ఉక్కుపాదం మోపుతాం

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ వెంచర్లను ఉక్కుపాదంతో అణిచివేస్తామని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద (సర్వే నంబర్ 185లో) అక్రమంగా ఏర్పాటు చేసిన లేఅవుట్‌ను గురువారం టీపీఎస్ శశికుమార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న హద్దు రాళ్లను తొలగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఏర్పాటు చేసిన లే అవుట్‌లలో కొన్న ప్లాట్లకు నిర్మాణ అనుమతులు ఇవ్వబడవన్నారు. అక్రమ లే అవుట్లకు మున్సిపాలిటీ నుంచి ఎలాంటి వసతులు, సౌకర్యాలు కల్పించమని తెలిపారు. పట్టణంలో ఎవరైనా అక్రమ లే అవుట్‌లు ఏర్పాటు చేస్తే వారిపై తెలంగాణ పురపాలక చట్టం ప్రకారం చర్యలు చర్యలు తీసుకోవడమే కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని ఆయన హెచ్చరించారు.



అక్రమ లేఅవుట్ గోడ కూల్చుతున్న కమిషనర్, టీపీఎస్

ముదిరాజ్ కులస్తులు ఐక్యంగా ఉండాలి



సమావేశంలో పాల్గొన్న ముదిరాజ్ కులస్తులు

కోదాడరూరల్ : ముదిరాజ్ కులస్తులు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకుందామని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు భాషబోయిన భాస్కర్‌రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని దోరకుంటలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ కులస్తుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో చైతన్యం కావాలని అప్పుడే తమకు గుర్తింపు వస్తుందన్నారు. విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో రాణించాలన్నారు. రాజకీయంగా తమకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీలకే మద్దతు ఇద్దామన్నారు. కోదాడ పట్టణంలో ముదిరాజ్ భవనం ఏర్పాటు చేసుకునేందుకు కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో భయ్య గోవిందు, టి.రామయ్య, ముసి శ్రీనివాసరావు, సారగండ్ల సత్తయ్య, తమ్మనబోయిన వీరబాబు, అల్లి వీరబాబు, నాయిని మల్లయ్య, మట్టయ్య, పూర్ణచందర్‌రావు తదితరులు ఉన్నారు.

హుజూర్‌నగర్‌లో వడగండ్ల వాన



హుజూర్‌నగర్‌లో కురుస్తున్న వర్షం

హుజూర్‌నగర్ : పట్టణంలో గురువారం ఉరుములు, మెరుపులతో వడగండ్ల వాన కురిసింది. వర్షంతో పాటు చిన్నచిన్న వడగళ్లు పడ్డాయి. అరగంట సేపు వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది.

సీఐటీయూ కార్యాలయాన్ని కాపాడుకుంటాం

హుజూర్‌నగర్ : అక్రమార్కుల నుంచి సీఐటీయూ కార్యాలయాన్ని కాపాడుకుంటామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, భవన నిర్మాణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమయ్య అన్నారు. హుజూర్‌నగర్‌లోని సీఐటీయూ కార్యాలయాన్ని గురువారం వారు సందర్శించి మాట్లాడారు. తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న దొంగలని తరిమికొడతామన్నారు. సీఐటీయూ నాయకులు రాధ, గోపమ్మ, కోటేశ్వరరావు, పర్వతాలు, తిరపయ్య, జానకిరాములు పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం



పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

గరిడేపల్లి : మండలంలోని ఎల్‌బీనగర్‌లో గల ఎంపీపీఎస్ పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం కృష్ణయ్య, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ టి.ఉమ, ఉపాధ్యాయురాలు శ్రీలత పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

నేరేడుచర్ల : ప్రభుత్వ భూములలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పాలకవీడు ఎంపీపీ భూక్య గోపాల్ డిమాండ్ చేశారు. గురువారం నేరేడుచర్ల నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆయన మద్దతు ప్రకటించి మాట్లాడారు. సర్పంచ్ మోతీలాల్, కౌన్సిలర్ ప్రకాశ్, ఎంపీటీసీ ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు కోటేశ్వర్‌రావు, సైదులు, శ్రీను, హుస్సేన్ పాల్గొన్నారు.